మద్యం మత్తులో విద్యుత్ స్తంభాన్ని ఢీ కొని..

దుండిగల్, జనవరి 23 : మద్యంమత్తులో వేగంగా ద్విచక్ర వాహనం నడుపుతూ రోడ్డుపక్కన ఉన్న విద్యుత్ స్తంభానికి ఢీ కొన్న ఓ యువకుడు అక్కడికక్కడే మృతిచెందిన సంఘటన సూరారం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని నెల్లూరు జిల్లాకు చెందిన కృష్ణారెడ్డి కొడుకు సూరం భాస్కర్‌రెడ్డి(23) సూరారంలోని ఓ హాస్టల్‌లో ఉంటూ ఫార్మాకంపెనీలో టెస్టింగ్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలో సోమవారం అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా స్నేహితులతో కలిసి అర్ధరాత్రి వరకు సూరారంలో పార్టీ చేసుకున్నారు. తెల్లవారు జామున 2:30గంటల ప్రాంతంలో ఇప్పుడే వస్తానంటూ స్నేహితులకు చెప్పి సూరారం నుంచి గండిమైసమ్మ వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తూ.. కట్టమైసమ్మ దేవాలయం పక్కన ఉన్న పెట్రోల్‌బంక్ వద్దకు రాగానే బైక్ అదుపుతప్పి రోడ్డుపక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో భాస్కర్‌రెడ్డికి తీవ్ర గాయాలు కాగా అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడి బంధువు భార్గవరెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వంటగ్యాస్‌కోసం వెళ్తూ.. సాఫ్ట్‌వేర్ ఉద్యోగి

కొండాపూర్, జనవరి 23 : రోడ్డు ప్రమాదంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగి మృతి చెందిన సంఘటన చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లాలోని కోవెలమూడి గ్రామానికి చెందిన రామినేని మహేశ్ బాబు (32), స్థానికంగా ఆర్‌సీ పురంలోని ఎల్‌ఐజీలో నివాసముంటూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నాడు. కాగా మంగళవారం ఇంట్లో వంటగ్యాస్ బండ ఖాళీ కావడంతో మియాపూర్‌లోని తన స్నేహితుడి వద్ద గ్యాస్ సిలిండర్‌ను తీసుకువచ్చేందుకు స్కూటీపై వెళ్తున్నాడు. ఈ క్రమంలో మార్గమధ్యలోని చందానగర్ క్రీమ్ స్టోన్ ఐస్‌క్రీం పార్లర్ సమీపంలోకి చేరుకోగానే వెనకాల నుంచి డీసీఎం వాహనం వేగంగా దూసుకువచ్చి ఢీకొట్టింది. మహేశ్ బాబు కిందపడిపోగా.. అతడి తలపైనుంచి డీసీఎం వెనకా చక్రాలు పోవడంతో తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. అతడి భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు దాటుతున్న సైకిలిస్టు..

జీడిమెట్ల, జనవరి 23 : సైకిల్‌పై రోడ్డుదాటుతున్న వ్యక్తిని లారీ ఢీకొనడంతో మృతిచెందిన సంఘటన జీడిమెట్ల పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ శ్రీనివాసరావు తెలిపిన వివరాల ప్రకారం.. సూరారం విశ్వకర్మకాలనీకి చెందిన ఎండీ మోయినుద్దీన్(73) పంక్చర్ షాపు నిర్వాహకుడు. మంగళవారం జీడిమెట్ల డీపీ కాలనీ వద్ద సైకిల్‌పై రోడ్డు దాటుతుండగా లారీ ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చదివేది ఇంజినీరింగ్.. చేసేది ల్యాప్‌టాప్‌ల చోరీ

- విద్యార్థినని నమ్మించి.. హాస్టల్స్‌లోకి చొరబడి
- గండిమైసమ్మ పరిధిలోని హాస్టల్స్‌లో వరుసగా ల్యాప్‌టాప్ దొంగతనాలు
- నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- రూ.10లక్షల విలువ చేసే 20ల్యాప్‌టాప్‌లు, బైక్, రెండు సెల్‌ఫోన్‌లు స్వాధీనం

దుండిగల్, జనవరి 23 : కనీస భద్రత లేని హాస్టల్స్‌ను టార్గెట్ చేసుకుని ల్యాప్‌టాప్‌ల దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నేరస్తులను బాలానగర్ జోన్ ఎస్‌ఓటీ పోలీసులు, దుండిగల్ పోలీసులు అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుల నుంచి రూ.10లక్షల విలువ చేసే 20 ల్యాప్‌టాప్‌లు, రెండు సెల్‌ఫోన్‌లతో పాటు ద్విచక్ర వాహనాన్ని సీజ్ చేశారు. నిందితుల్లో ఒకరు ఇంజినీరింగ్ విద్యార్థి కావడం గమనార్హం. మరో నిందితుడు పరారీలో ఉన్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం ప్రాంతానికి చెందిన ఈశ్వరయ్య కొడుకు అపాల బాలాజీ(20) దుండిగల్‌లోని ఎంఎల్‌ఆర్‌ఐటీ కళాశాలలో బీటెక్ చదువుతున్నాడు. చెడు వ్యసనాలకు బానిసగా మారిన బాలాజీ తన అవసరాలు తీర్చుకునేందుకు దొంగగా మారాడు. విద్యార్థులు అధికంగా ఉంటున్న హాస్టల్స్‌ను గుర్తించి, అందులో భద్రత సరిగా లేని గదులను ఎంచుకునే వాడు. ఇదిలా ఉండగా గండిమైసమ్మ పరిసర ప్రాంతాల్లోని పలు హాస్టల్‌లోకి వెళ్లి తాను స్టూడెంట్‌నంటూ నిర్వాహకులను నమ్మించేవాడు. అనంతరం తాళం వేసి ఉన్న గదులను గుర్తించి తనవద్ద ఉన్న పానాలు(స్పానర్లు), ఇతర వస్తువులతో తలుపులు తెరిచి ల్యాప్‌ట్యాప్‌లు దొంగిలించే వాడు. మొదట దొంగిలించిన ల్యాప్‌టాప్‌ను 'క్యాషీఫై'అనే యాప్ ద్వారా నగరంలోని హిమాయత్‌నగర్‌లో ఉంటున్న ఉత్తరప్రదేశ్‌కు చెందిన జలౌన్ జిల్లాకు చెందిన రాజ్‌కుమార్ కుష్వా(20)కు తక్కువ ధరకు విక్రయించాడు. దీంతో ఇరువురి మధ్య పరిచయం పెరిగింది.

వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు, చిత్రంలో నిందితులు బాలాజీ, రాజ్‌కుమార్ కుష్వా

అదే సమయంలో రాజ్‌కుమార్ కుష్వా ఉత్తర ప్రదేశ్‌కు చెందిన 'క్యాషీఫై'డీలర్‌గా ఉన్న పర్వేశ్‌కుమార్‌కు విషయం తెలిపాడు. అతడి సూచనతో బాలాజీ ల్యాప్‌టాప్‌లు దొంగిలించి రాజ్‌కుమార్ కుష్వాకు అప్పగించడం, వాటిని పర్వేష్‌కుమార్ 'క్యాషీఫై' యాప్‌ద్వారా విక్రయించడం జరుగుతుంది.

వెలుగులోకి వచ్చింది ఇలా..

కాగా ఒక్క జనవరి నెలలోనే గండిమైసమ్మలోని పలు హాస్టల్స్‌లో 5కు పైగా ల్యాప్‌టాప్‌లు చోరీకి గురైనట్లు దుండిగల్ పోలీసులకు ఫిర్యాదులు అందాయి. దీంతో పాటు మియాపూర్, జీడిమెట్ల, కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఇటువంటి సంఘటనలు చోటుచేసుకుంటుండటంతో పోలీసులు ఈ కేసును సీరియస్‌గా తీసుకున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బాలానగర్ జోన్ ఎస్‌ఓటీ పోలీసులు, దుండిగల్ పోలీసులు నిందితుల కోసం గాలింపు మొదలు పెట్టారు. ఈ క్రమంలో మంగళవారం ఉదయం గండిమైసమ్మ చౌరస్తా వద్ద నిందితుడు అపాల బాలాజీ ద్విచక్రవాహనంపై అనుమానాస్పదంగా వెళ్తుండగా పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా.. ఓ ల్యాప్‌టాప్‌తో పాటు స్పానర్లు లభించాయి. దీంతో బాలాజీని తమదైనశైలీలో విచారించగా అసలు విషయం వెల్లడించాడు. దీంతో హిమాయత్‌నగర్‌లోని అడ్వకేట్స్ కాలనీలో ఉంటున్న రాజ్‌కుమార్‌కుష్వా ఇంటికి వెళ్లి తనిఖీలు నిర్వహించగా మరో 19 ల్యాప్‌టాప్‌లు దొరికాయి. ఇరువురిని అరెస్ట్‌చేసిన పోలీసులు వారి నుంచి రెండు సెల్‌ఫోన్లు, 20ల్యాప్‌టాప్‌లతో పాటు ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. మరో నిందితుడు పర్వేష్‌కుమార్ పరారీలో ఉన్నాడు.

చైతన్యపురి సీఐ నాగార్జునపై బదిలీ వేటు

ఎల్బీనగర్, జనవరి 23 : విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన చైతన్యపురి సీఐ నాగార్జునపై బదిలీ వేటు పడింది. నాగార్జునను మల్టీజోన్ 2కు అటాచ్ చేస్తూ రాచకొండ కమిషనర్ సుధీర్‌బాబు ఉత్తర్వులు జారీ చేశారు. చైతన్యపురి పోలీస్‌స్టేషన్ పరిధిలో పోలీసుల మధ్య సమన్వయం లేకపోవడం, కోర్టు కానిస్టేబుల్స్‌తో సహా కొందరు వారెంట్లు జారీ చేసే కానిస్టేబుళ్లు ఓ నిందితుడిని నుంచి డబ్బులు డిమాండ్ చేసి తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు దొరికిపోవడం సీఐ బదిలీ వేటుకు కారణంగా తెలుస్తున్నది. ప్రస్తుతం డీఐగా ఉన్న నాగరాజుకు సీఐగా బాధ్యతలు అప్పగించారు.

గంజాయి స్మగ్లింగ్ ముఠా అరెస్టు

సిటీబ్యూరో, జనవరి 23 (నమస్తే తెలంగాణ) : ఒడిశా టూ ఢిల్లీ వయా హైదరాబాద్ మీదుగా వెళ్లేందుకు ప్రయత్నిస్తున్న గంజాయి స్మగ్లింగ్ ముఠాను మహేశ్వరం ఎస్‌ఓటీ జోన్, చౌటుప్పల్ పోలీసులతో కలిసి పట్టుకున్నారు. ఈ ముఠా నుంచి 90 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. రాచకొండ సీపీ సుధీర్‌బాబు కథనం ప్రకారం.. యూపీ, గజియాబాద్‌కు చెందిన మహమ్మద్ రైయీస్‌అఫ్రీది రిక్షా పుల్లర్‌గా పనిచేస్తుండగా మధ్యప్రదేశ్‌కు చెందిన మథిలేష్ సింగ్ డ్రైవర్‌గా పనిచేస్తూ ఒకరికొకరు ఢిల్లీలో పరిచయం అయ్యారు. ఢిల్లీలో వీళ్లిద్దరికి ఒక డ్రగ్ స్మగ్లర్ పరిచయం అయ్యాడు. ఏపీ రాజమండ్రిలో గంజాయి తీసుకొని, న్యూఢిల్లీకి రావాలని గంజాయి తెచ్చినందుకు భారీగా డబ్బులు ఇస్తానంటూ ఒప్పందం చేసుకున్నాడు. ఇందులో భాగంగా గత నెల 6వ తేదీన ఇద్దరికి ఒక కారు ఇచ్చి రాజమండ్రి పంపించాడు. అక్కడి నుంచి ఒడిశాలోని మల్కాన్‌గిరి ప్రాంతానికి తీసికెళ్లి, గంజాయి ప్యాక్ చేసి కారును ఇద్దరికి అప్పగించాడు. దీం తో ఈ ఇద్దరు గంజాయితో ఢిల్లీకి వెళ్లి ప్రధాన డ్రగ్ స్మగ్లర్‌కు అప్పగించారు. ఈ క్రమంలోనే మరో సారి గంజాయి తెచ్చేందుకు ఢిల్లీ డ్రగ్ పెడ్లర్ ఒప్పందం కుదుర్చుకున్నాడు. 10 రోజుల క్రితం ఇద్దరు ట్రైన్‌లో రాజమండ్రి చేరుకొని అక్కడ డ్రగ్ విక్రయించే వ్యక్తులను కలిశారు. అక్కడ 90కిలోల గంజాయితో ఉన్న కారును ఈ నెల 22న ఇద్దరికి అప్పగించడంతో నంబర్ ప్లేట్ మార్చుకొని ఢిల్లీకి బయలుదేరారు. కాగా చౌటుప్పల్‌లోని పంతంగి టోల్‌గేట్ వద్దకు రాగానే మహేశ్వర్ ఎస్‌ఓటీ, చౌటుప్పల్ పోలీసులు కారును ఆపి తనిఖీలు చేయగా అందులో 90 కిలోల గంజాయి పట్టుబడింది. ఈ మేరకు అఫ్రిదీ, మథిలేష్‌లను అరెస్ట్ చేసి, గంజాయి, కారును స్వాధీనం చేసుకున్నారు.

హత్య కేసులో జీవితఖైదు

నాంపల్లి కోర్టులు, జనవరి 23 (నమస్తే తెలంగాణ) : డబ్బుల విషయంలో జరిగిన ఓ హత్య కేసులో నిందితుడికి కోర్టు జీవిత ఖైదు విధించింది. కాలాపత్తర్ పోలీస్‌స్టేషన్ పరిధి నివాసి మహ్మద్ మొహసిన్ అహ్మద్ (28)ను 2018లో నిందితుడు అమీర్ ఖురేషీ కత్తితో పొడిచాడు. మొహసిన్ ఉస్మానియా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరణించాడు. ఈ ఘటనపై మొహసిన్ సోదరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కాలాపత్తర్ పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు. అనంతరం చార్జిషీట్‌ను కోర్టులో దాఖలు చేశారు. ఈ కేసు విచారణ 2019 నుంచి నాంపల్లి క్రిమినల్ కోర్టులో జరిగింది. ఆధారాలు, సాక్ష్యుల వాంగ్మూలం మేరకు ఈ కేసులోని నిందితుడు ముద్దాయిగా తేలడంతో న్యాయస్థానం జీవిత ఖైదుతో పాటు రూ.5వేలు జరిమానా విధించినట్టు అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాంరెడ్డి తెలిపారు. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా జైలు శిక్షను అనుభవించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పోలీసు అధికారి కనకయ్య ఆధ్వర్యంలో చార్జిషీట్‌ను రూపొందించి కోర్టుకు సమర్పించారు. సుదీర్ఘ విచారణ అనంతరం నిందితుడికి శిక్షను ఖరారు చేసింది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

కేరళ ప్రఖ్యాత జ్యోతిష్యం

★స్త్రీ, పురుషుల ఎటువంటి గుప్త సమస్యలకైనా కచ్చితంగా 3 రోజులలో పరిష్కారం. ఫోన్ చేసి పరిష్కారం పొందండి. ఫోన్: 9989537775. NT-319218

BORE WELLS

★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313874

WATER PROOFING
★SRINIVAS WATER PROOFING: Specialist in Walls & Slab Crack Filling, Slab Water Tank Leakage, Old & New Bathrooms, Cellar Pressure Grouting. Warranty for 5 years. We also do Plumbing & Painting Works. Ph: 9912802431. NT-319189

శ్రీ సాయి భవాని వాటర్ ప్రూఫింగ్
★టెర్రస్, సీలింగ్, సైడ్‌వాల్స్, వాటర్ ట్యాంక్, సంప్, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజ్ అయినా కెమికల్స్‌చే, 10 సం|| గ్యారంటీగా చేయబడును. ఫోన్: 9948270898. NT-319236

PACKERS & MOVERS
★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319663

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319651

HOME TUTIONS
★Class Room and Home Tuitions: 6th to 10th, 11th, 12th Class, Inter, EAMCET, NEET, IIT etc., Welcome Home Tutors. Contact: D.Manohar. 9701004500. NT-313876

OLD AGE HOME

★మీన్స్ వృద్ధుల సేవా సంస్థనందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం|| వైద్య, భోజనం, వసతి, ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036, 9700006699. NT-319227

INVESTMENT
★ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీవారి DTCP వెంచర్స్‌కి పెట్టుబడి కావలెను. Monthly Returns & Plots రిజిస్ట్రేషన్ చేయబడును. Ph: 8464919899. NT-319186

LIC AGENCY
★మీరు LIC ఏజెన్సీ తీసుకొని అనతికాలంలోనే సొంత ఇల్లు+ కారు, మంచి ఆదాయం సంపాదించవచ్చు. ఆసక్తి గల గృహిణి, రిటైర్డ్, VRS, టీచర్స్, చిట్స్, పోస్టల్, మ్యూచువల్ ఫండ్ ఏజెంట్స్ అదనపు ఆదాయం కొరకు సంప్ర: ఎ.వి.సుబ్బారావు: 9703606699. NT-319310

TOURS & TRAVELS

★5/5-నర్మదా పుష్కరాలు, ఓంకారేశ్వర్; 20/05-చార్ధామ్ యాత్ర; 06/06-కాశీ, అయోధ్య, గయ; 16/06-కాశీ, నేపాల్, ముక్తినాథ్. సంప్ర: 8121682275 / 9849747093. NT-319666

PLOT FOR SALE

★Shankarpally R1 Zone Semi Commercial 2600 Sq.yds. per sq.yard 60,000/-, 40 Feet Road. Ph: 9347768712, 8008007786. NT-96011

★యాచారం మాల్ @ సాగర్ హైవేకి 2 Km. దూరంలో రోడ్ ఫేసింగ్, DTCP లేఅవుట్‌లో గ్రీన్ సిటీ. చ||గ|| కేవలం: 6,999/-. వైష్ణవి హౌసింగ్. Ph: 7330556666. NT-108

★యాదగిరిగుట్టకు 3Km. పరిధిలో and వరంగల్ హైవే బిట్టు నందు DTCP, HMDA with RERA Open ప్లాట్లు కలవు and Shadnagar, Medchal, Cheguntta నందు All డెవలప్‌మెంట్ కలవు. Ph: 9963617442. NT-320379

★బీబీ నగర్ AIIMS హాస్పిటల్ దగ్గర్లో HMDA Open Plots తక్కువ ధరలో కలవు. RERA అప్రూవ్డ్ & Bank లోన్ 60% కలదు. సంప్ర: 6309771255 NT-320380

★హైదరాబాద్-విజయవాడ హైవే అతి దగ్గర కొయ్యలగూడెంలో HMDA వెంచర్‌లో CC రోడ్స్‌తో ఓపెన్ ప్లాట్స్ అన్ని డెవలప్‌మెంట్స్‌తో కలవు. Ph: 9440919381 / 9700363377. NT-313875

★అతి చిన్న పెట్టుబడి - రేపు అధిక రాబడి, 121 చ|| గజాల ప్లాట్ రూ. 2,40,000/- యాదగిరిగుట్ట దగ్గర @ ఆలేరు (EMI కలదు). ప్లాట్ ఉంటే ఆర్థిక ఎదుగుదల... ఆత్మస్థైర్యం. Cont: 8179608180. NT-319672

FLAT FOR SALE

★యాదాద్రి పుణ్యక్షేత్రానికి దగ్గర లగ్జరీ సూట్ రూమ్స్, 1BHK, 2BHK, త్వరలో ప్రారంభం ఓపెన్ ప్లాట్లు కలవు, బ్యాంక్ లోన్ & EMI, Ph: 7095344396. NT-313190

★Dulapally, Kompally: N/F, 3BHK (1539 Sft.) Flat Sale. Newly Constructed with Pool, HUDA Layout, Ready to Occupy. 9000433290. NT-319417

లేడీ టెలికాలర్స్
★ఏ.ఎస్.రావ్ నగర్ నందు పని చేయుటకు ''లేడీ టెలికాలర్స్'' కావలెను. జీతం: 10K-12K + ఇన్సెంటివ్స్, వయస్సు: 25-35 సం||లు. హౌస్‌వైఫ్స్ కూడా అర్హులే. Ph: 6303919015. NT-313992

WANTED

★ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ, హబ్సిగూడలో మార్కెటింగ్ చేయుటకు Team లీడర్లు & ఏజెంట్లు కావలెను. శాలరీ & ఇన్సెంటివ్ కలదు. సంప్ర: 9666554948. NT-313197

★Wanted Air Vessels MS/SS Tanks Designer. Contact: 9849001291/040-27904033/34, mail: ztvpltd@gmail.com NT-313981

★Wanted Labour Supply for Patancheruvu Factory for Fabrication and Erection. Contact: 9849001291/040-27904033/34, mail: ztvpltd@gmail.com NT-313982

★అర్జెంటుగా సెక్యూరిటీ గార్డ్స్ & ITI అసిస్టెన్స్ మెకానిక్స్ కావలెను. మంచి జీతం ఇవ్వబడును. సంప్ర: 9392663777, 9246663777, 9290003999. NT-313878

★ప్రముఖ కంపెనీలో Job చేయుటకు Any మార్కెటింగ్ రంగంలో అనుభవం కలిగిన MMలు, GMలు కావలెను. Fixed Salary + Incentives ఇవ్వబడును. Age: 21 సం|| to 40 సం||. Cont: 9912626799. NT-319244

CHANGE OF NAME & D.O.B.
★I, NALITI MADHAV REDDY, S/o. Naliti Vema Reddy, R/o. 5-29-2, Pandu Bashi, Sai Baba Nagar, Suraram, Qutubullapur, IDA Jeedimetla, K.V. Rangareddy, TS-500 055. I state that in My Passport B.No. F5984410, My Name & Date of Birth wrongly mentioned as NALETTI MADHAV REDDY, 12-09-1987. But, My correct Name & DOB is NALITI MADHAV REDDY, D.O.B. 12-09-1986. NT-319421

CHANGE OF NAME
★I, SARDAR SURENDER PAUL SINGH, S/o. Sardar Harbans Singh, R/o. 4-9-137/1/A/2, HUDA Colony, Attapur-48, TS. Changed My Name as SARDAR SURENDER PAL SINGH. NT-319811

★I, SHANTHI BAHADUR, S/o. Badoni Makaram, Occ: SPE (W/S) in H.M.W.S. & S.B., R/o. H.No. 8-3-168/E/2, Krishnakunj, Motinagar, Hyderabad shall henceforth be known as BADONI SHANTI PRASAD for all purpose. NT-96296

★I, ADDETLA SARITHA, D/o. Shri Addetla Sadanandam, R/o. H.No. 2-2-123/470, Road No. 18, Sai Reddy Nagar Colony, Beside Pochamma Temple, Machabollaram, Secunderabad-500 010, Telangana, have Changed My Name as Smt. SIRIMILLA SARITHA, W/o. Sri Sirimilla Ramkumar, due to My Marriage solemnized on 17-02-2002 (As per Affidavit attested by Notary, Dt. 13 Jan., 2024. NT-319670

★I, JUVERIA BANU HASHMANI, W/o. Mohammed Yaseen, R/o. 5-7-332, 2nd Floor, Aghapura, Opp. Aghapura Function Hall, Hyderabad-500 001 have Changed My Name to JUVERIA BANU. NT-31848

CHANGE OF NAME
★I, SAKSHI AGARWAL, D/o. Bhagat Kumar Agarwal, R/o. 6-52/A, P.No. 70, Chandanagar, Lingampally, Hyd. Change My Name & My Deatils as SAKSHI GOYAL, W/o. Harsh Vardhan Goyal, R/o. 3-4-174, Plot No. 113, Ambience Fort, Attapur, RR Dist., TS-048. NT-313991

★RAPOLU SRUTHI, D/o. Rapolu Satyanarayana, Flat No. 203, Sai Jaya Krishna Residency, Domalguda, Hyd., have Changed My Name as SILIVERU MADHURIMA (New Name), W/o. SNVASRK Mallikarjun for all Record purpose. NT-319468

LOST
★Lost Passport (Number B1656121). If found, please Contact:sinjini.08ghosh@gmail.com NT-46160

★I, PUTTA RAGHAV CHOUDARY have Lost My Original Passport No. M7950659. If found, please Contact: 9848055215. NT-46183

★I, DEVAGUPTAPU VEERABHADRA PRASADA RAO, S/o. Kameshwara Rao, R/o. 1-9-698/1087, Flat No. 417, B.Block, Siri Sampada Residency, Vidyanagar, Hyderabad-44, T.S. have Lost Document Proc.No. LC2/2568/01 and Lt No. 4502/03, Sy.No. 96, situated at Raidurg Panmaqtha Village, Serilingampally of G Suryanarayana Murthy, S/o. G.Sreedhar Murthy. If found, 9440966948. NT-96294

★I, SIRIGIRI NIROSHA, D/o. Sirigiri Gopalkrisha, R/o. Flat No. 202, DJR Nilayam, Swarnadama Nagar, Bowenpally-11. I have Lost My Expired Passport No. K4754926 while travelling in Bus from Sec'bad to Old Bowenpally. If found, please Call: 9866612178. NT-319673

★I, PICHIKE SIVA SARAN, S/o. Pichike Kashanna, R/o. H.No. 1-176, Sri Sai Durga Nagar, Gurramguda (V), Saroornagar, RR Dist., TS. I Lost all My Original Documents and house papres in Floods bearing Documents No's 1) 6199/2013, SRO Ranga Reddy, 2) 2276/2012, SRO Champapet, 3) 3822/2000, SRO Hyderabad. If anybody found, Call: 7093939343. NT-319196

★I, Smt. H.K.SWAPNA RADHIKA, W/o. Rohit Sreenivasan.A.G., R/o. H.No. 1-9-1113/31/A, (New-462), Street No. 6, Vidyanagar, R.R. Dist., T.S. That I have Lost Regd. Sale Deed Doct.No. 6529/2004, Dated 09-06-2004, Regd. at SRO Shamshabad, Lost on Dated 15-01-2024 at Manchirevula Bus Stop area. If any found, please Call: 9908608000. NT-319472

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: 'నమస్తే తెలంగాణ' ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

చిక్కడపల్లి, సికింద్రాబాద్ : 9182777202
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
అమీర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
ఉప్పల్, తార్నాక : 9182777806
L.B.నగర్, వనస్థలిపురం : 9182777209
దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

ఏపీ - హైదరాబాద్ హాష్ ఆయిల్ తరలింపు

- ముగ్గురు నిందితులు అరెస్టు
- 12 లక్షల విలువ చేసే ఆయిల్ స్వాధీనం

జీడిమెట్ల, జనవరి 23 : హాష్ ఆయిల్ విక్రయిస్తున్న పాత నేరస్తులను పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వీరి వద్ద నుంచి సుమారు 12 లక్షల విలువ చేసే 2 లీటర్ల హాష్ ఆయిల్‌ను స్వాధీనం చేసుకున్నారు. మంగళవారం షాపూర్‌నగర్‌లోని డీసీపీ కార్యాలయంలో బాలానగర్ జోన్ డీసీపీ టి.శ్రీనివాస్ రావు , ఎస్‌ఓటీ డీసీపీ డి.శ్రీనివాస్, ఏడీసీపీ మేడ్చల్ శోభన్ కుమార్, బాలానగర్ ఏసీపీ గంగారాంలతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. మూసాపేట భవానీనగర్‌కు చెందిన అంపిలి బాలరాజు (29) ఈ నెల 12న సంక్రాంతి పండుగ సందర్భంగా స్వగ్రామమైన శ్రీకాకుళం వెళ్లాడు. తిరిగి వచ్చే క్రమంలో విశాఖపట్నం (నర్సీపట్నం) ప్రాంతానికి చెందిన వందలం నాగార్జున (21) వద్ద రూ.70 వేలు వెచ్చించి 2 లీటర్ల హాష్ ఆయిల్ కొనుగోలు చేసి ఈ నెల 21న హైదరాబాద్ తీసుకువచ్చాడు. మంగళవారం ఉదయం 1 లీటర్ హాష్ ఆయిల్‌ను బోయిన్ పల్లికి చెందిన మాడుగుల సతీష్ (24), బాగరి నరేశ్ (28) లకు విక్రయించాడు. వారిద్దరు హాష్ ఆయిల్‌ను తీసుకుని ద్విచక్రవాహనంపై మూసాపేట నుంచి వెళ్తుండగా విశ్వసనీయ సమాచారం అందుకున్న బాలానగర్ ఎస్‌ఓటీ, సనత్‌నగర్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిచ్చిన సమాచారంతో మూసాపేట భవానీనగర్‌లోని బాలరాజు ఇంటిపై దాడి చేసి అతడి వద్ద నుంచి 900 మిల్లీ లీటర్ల హాష్ ఆయిల్‌తో పాటు 5 ఎంఎల్ డబ్బాలో నింపి ఉన్న మరో 20 చిన్న డబ్బాలను స్వాధీనం చేసుకున్నారు. వీరి వద్ద నుంచి 3 సెల్ ఫోన్లు, ద్విచక్ర వాహనం, రూ.1200 స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురిపై కేసు నమోదు చేసి మంగళవారం రిమాండ్‌కు తరలించారు. ఈ కేసులో చాకచక్యంగా వ్యవహరించిన సనత్‌నగర్ ఇన్‌స్పెక్టర్ ఎ.పురేందర్ రెడ్డి , బాలానగర్ ఎస్‌ఓటీ టీంను డీసీపీ అభినందించారు. నర్సీపట్నంకు చెందిన నాగార్జున పరారీలో ఉన్నాడు. ఇదిలా ఉండగా బాలరాజును గంజాయి కేసులో బాలానగర్ ఎక్సైజ్ , కూకట్ పల్లి పోలీసులు 2022, 2023లో జైలుకు పంపారు.



వివరాలను వెల్లడిస్తున్న బాలానగర్ డీసీపీ శ్రీనివాస్ రావు

ఆత్మీయుడినని నమ్మించి..
మంగళ సూత్రంతో పరార్

వెంగళరావునగర్, జనవరి 23 : శ్రేయోభిలాషినని నమ్మించి ఆ కుటుంబానికి దగ్గరయ్యాడు. ఆరోగ్యం బాగలేదని నమ్మించి మంగళసూత్రం తెంపుకొని పారిపోయాడు. ఈ సంఘటన మధురానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జవహర్‌నగర్‌లో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. మధురానగర్‌కు చెందిన ఓ మహిళకు ప్రయాణంలో జవహర్‌నగర్‌కు చెందిన బాబ్జీ పరిచయమయ్యాడు. పండుగలప్పుడు ఆమె ఇంటికి వెళ్లి శుభాకాంక్షలు చెప్పి భోజనం చేసి వెళ్లేవాడు. ఆ కుటుంబీకులు అతన్ని ఆత్మీయుడని భావించారు. ఈ నెల 21వ తేదీ రాత్రి 7:30 గంటలకు ఆ మహిళకు బాబ్జీ ఫోన్ చేశాడు. తనకు ఆరోగ్యం బాగా లేదని, వెయ్యి రూపాయలు అవసరం ఉందని, జవహర్ నగర్‌లోని తన ఇంటికి తెచ్చి ఇవ్వాలని కోరాడు. అతడి మాటలు నమ్మిన మహిళ బాబ్జీ ఇంటికి వెళ్లి వెయ్యి రూపాయలు ఇస్తుండగా.. ఆమె మెడలోని 70 గ్రాముల మంగళసూత్రాన్ని లాక్కుని పారిపోయాడు. స్థానికులు వెంబడించినా తప్పించుకుని పోయాడు. బాధిత మహిళ మధురానగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

బిగ్ బాస్‌లో అవకాశం ఇప్పిస్తానని మోసం



సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న స్వప్న చౌదరి

మీడియాతో నటి, యాంకర్ స్వప్న చౌదరి

ఖైరతాబాద్, జనవరి 23 : బిగ్ బాస్ రియాల్టీ షోలో అవకాశం కల్పిస్తానంటూ నమ్మించి ఓ వ్యక్తి తనను మోసం చేశాడని నటి, యాంకర్ స్వప్న చౌదరి వాపోయారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో న్యాయవాది డాక్టర్ కె.రాజేశ్ కుమార్‌తో కలిసి వివరాలు వెల్లడించారు. టీవీ చానల్స్‌లో ప్రొడక్షన్ మేనేజర్‌గా పనిచేస్తున్న సత్య అనే వ్యక్తి తనకు పరిచయమయ్యాడని, అతడి ద్వారా మెదక్ జిల్లా వర్గల్‌కు చెందిన తమ్మాలి రాజుతో పరిచయం ఏర్పడిందన్నారు. తాను బిగ్ బాస్ షోలో పనిచేస్తున్నానని, ప్రముఖులతో పరిచయాలున్నాయని రాజు పలువురు నటీ నటులతో దిగిన ఫొటోలను చూపించాడన్నారు. నటి, యాంకర్‌గా రాణిస్తున్న తనకు బిగ్‌బాస్‌లో అవకాశం దొరుకుతుందని, అందుకు కొంత చెల్లిస్తే అది సాధ్యమవుతుందని నమ్మించాడన్నారు. ఆయన మాటలను నమ్మి విడతల వారీగా రూ.2.50లక్షలు చెల్లించానని, బిగ్‌బాస్‌లో చాన్స్ రాకపోతే తిరిగి చెల్లిస్తానని అగ్రిమెంట్ కూడా రాసిచ్చాడన్నారు. బిగ్‌బాస్‌లో చాన్స్ ఇప్పించకపోవడంతో పాటు తిరిగి డబ్బులు చెల్లించమంటే బెదిరింపులకు దిగుతున్నాడని, జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, ఐపీసీ 406, 420 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారన్నారు. అతడిపై చర్యలు తీసుకొని తనలాగా ఎవరూ మోసపోకుండా చేయాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో టి.సాయికుమార్, పప్పు పాల్గొన్నారు.

లేబర్ లైసెన్స్ ఇప్పిస్తానంటూ..
రూ.29,500 వసూలు

బంజారాహిల్స్, జనవరి 23 : లేబర్ లైసెన్స్ ఇప్పిస్తానంటూ నమ్మించి డబ్బులు కాజేసిన వ్యక్తిపై ఫిలింనగర్ పోలీసులు చీటింగ్ కేసు నమోదు చేశారు. వివరాల్లోకి వెళితే.. షేక్‌పేట సమీపంలోని ఓయూ కాలనీలో నివాసముంటున్న సోమా మహేశ్ రెడ్డికి నాలుగురోజుల కిందట గుర్తుతెలియని వ్యక్తి ఫోన్ చేసి తాను నిర్మాణ సంస్థలో మేనేజర్‌గా పనిచేస్తుంటానని, తమ సైట్‌లో భారీ సెల్లార్ నిర్మాణంతో పాటు ప్రహరీ నిర్మాణ పనుల కోసం 150మంది వర్కర్లు కావాలని చెప్పాడు. తనవద్ద కొంతమంది ఉన్నారని, వారిని పంపిస్తానని మహేశ్ రెడ్డి చెప్పగా లేబర్ లైసెన్స్ ఉండాలన్నాడు. లేబర్ లైసెన్స్ ఇప్పిస్తానని నమ్మబలికి రూ.29,500 వసూలు చేశాడు. మరో రెండురోజులకు మెటీరియల్ కోసం రూ.25వేలు పంపించాలని కోరాడు. దీంతో అనుమానం వచ్చి నిలదీయగా ఫోన్ స్విచ్ఛాఫ్ వచ్చింది. మోసపోయినట్లు గుర్తించిన బాధితుడు మహేశ్ రెడ్డి ఫిలింనగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

టీయూలో విద్యార్థులు, ఉద్యోగుల మధ్య గొడవ

- ఒకరిపై ఒకరు వర్సిటీ ఉన్నతాధికారులకు ఫిర్యాదు
- సమస్యలకు నెలవుగా మారిన బాచుపల్లి ప్రాంగణం

తెలుగు యూనివర్సిటీ, జనవరి 23 : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉద్యోగులు, విద్యార్థుల మధ్య గత కొంత కాలంగా నివురుగప్పిన నిప్పులా ఉన్న గొడవలు మంగళవారం తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. దీంతో విద్యార్థులు, ఉద్యోగులు తీవ్రంగా దూషించుకోవడంతో పాటు పరస్పరం వర్సిటీ పరిపాలనా ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసుకునేంత వరకు వెళ్లింది. వివరాల్లోకి వెళితే.. నాంపల్లిలో దశాబ్దాలుగా కొనసాగుతున్న పరిపాలన, బోధన తరగతులను ఇటీవల బాచుపల్లి నూతన ప్రాంగణంలో కొనసాగిస్తున్నారు. కాగా ఉద్యోగులకు, విద్యార్థులకు వేరువేరుగా మియాపూర్ మెట్రో స్టేషన్ నుంచి బాచుపల్లి క్యాంపస్‌కు ఓ ప్రైవేట్ బస్సును అద్దెకు తీసుకుని ఉదయం, సాయంత్రం వేళల్లో తరలించేందుకు వర్సిటీ అధికారులు ఏర్పాట్లు చేశారు. కాగా విద్యార్థులకు కేటాయించిన సమయంలో బస్సులో వెళ్లకుండా ఉద్యోగుల బస్సులో ప్రయాణం చేస్తున్నందున తమకు అసౌకర్యం కలుగుతుందని విద్యార్థులను నిరాకరించారు. తరచుగా ఇటువంటి సంఘటనలు జరుగుతున్న తరుణంలో మంగళవారం ఉద్యోగులు ప్రయాణించే బస్సులో విద్యార్థులు కొందరు రావడంతో పాటు ఆలస్యం చేస్తూ మరికొందరు వచ్చేవరకు ముందుకు కదలకుండా నిలిపారు. దీంతో ఓ ఉద్యోగి తీవ్రంగా విద్యార్థులను మందలించడంతో గొడవకు దారితీసింది. కాగా గత కొంత కాలంగా ఈ సమస్య తీవ్రంగా మారుతున్నప్పటికీ వర్సిటీ ఉన్నతాధికారులు పట్టించుకోకపోవడంతో సమస్య ముదిరింది. దీంతో ఒకరిపై ఒకరు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసుకున్నారు.

అక్కాతమ్ముడు ఆత్మహత్య

బండ్లగూడ, జనవరి 23 : అనుమానాస్పద స్థితిలో అక్క, తమ్ముడు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సూర్యాపేటకు చెందిన చామంతి(28) అమె భర్త సోమేశ్ నాలుగు సంవత్సరాలుగా హైదర్‌గూడలో నివాసముంటున్నారు. కాగా మంగళవారం చామంతి భర్త సోమేశ్ పని నిమిత్తం సూర్యాపేటకు వెళ్లాడు. చామంతి తమ పిల్లలను స్కూల్‌కి పంపించింది. ఇదిలా ఉండగా.. చామంతికి వరుసకు తమ్ముడైన శేఖర్(26) మంగళవారం ఉదయం ఇంటికి వచ్చాడు. ఏం జరిగిందో తెలియదుకానీ అక్క, తమ్ముడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. పిల్లలు స్కూల్ నుంచి తిరిగి వచ్చి తలుపులు తీయగా వేసుకుని కనిపించారు. దీంతో ఆ చిన్నారులు ఏడవటంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృత దేహాలను పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

కార్యవర్గం ఎన్నిక

హిమాయత్‌నగర్, జనవరి 23 : తెలంగాణ రాష్ట్ర రవాణా కానిస్టేబుల్స్, హెడ్ కానిస్టేబుల్స్ సంఘం నూతన కార్యవర్గం ఎన్నికైంది. మంగళవారం హైదర్‌గూడలో జరిగిన సమావేశంలో సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు జి.శ్రీనివాస్, రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఆర్.ప్రతీశ్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడు కె.గోవిందరాజ్, కోశాధికారి బి.హనుమంత్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం.నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, ఆర్.చంద్రశేఖర్, ఎ.గౌతమిభవాని, సహాయ కార్యదర్శులు డి.నవీన్ కుమార్, గంగాధర్, కె.సింధూజలను ఎన్నుకున్నారు. ఎన్నికల ఆఫీసర్లుగా డి.ప్రదీప్, రామకృష్ణ, ముంతాజ్‌లు వ్యవహరించారు.

డీసీపీకి పుత్రశోకం

అమీర్‌పేట్, జనవరి 23 : మాదాపూర్ సెంట్రల్ జోన్ డీసీపీ ఎం.వెంకటేశ్వర్లు రెండవ కుమారుడు చంద్రతేజ్ (20) సోమవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందాడు. సీబీఐటీలో బీటెక్ చదువుతున్నాడు. చంద్రతేజ్ భౌతికకాయాన్ని మంగళవారం ఉదయం తమ స్వస్థలమైన నల్గొండ జిల్లా నాగార్జునసాగర్‌కు తరలించారు.